# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- -గోల్డెన్ హావర్ పై అవగాహన:ఇల్లందు డిఎస్పీ



**టేకులపల్లి, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దని, ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులు కావద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ గురైనట్లయితే ఒక గంట లోపల 1930 కి కాల్ చేయడం వలన ఫ్రాడ్ చేసినటువంటి సొమ్ము తిరిగి

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 5 | డిసెంబర్ | 2025 | పేజీలు : 5

# ఎన్ కౌంటర్ మావోయిస్టుల గుర్తింపు

- •బీజాపూర్ ఎన్ కౌంటర్ లో 18 మంది మావోల మృతి
- •16 మంది మావోయిస్టుల గుర్తింపు
- •మృతి చెందిన మావోయిస్టులపై కోటి 30 లక్షల రివార్డ్
- •మృతి చెందిన మావోయిస్టులలో 9 మంది మహిళలు, 9 మంది పురుషులు
- •సంఘటన స్థలం నుంచి ఆయుధాలు, ఇతర సామాగ్రి స్వాధీనం







**చర్ల, డిసెంబర్ 04:(ప్రజా జ్యోతి):** ఛత్తీస్గఢ్ లోని బీజాపూర్ – దంతేవాడ సరిహద్దు ప్రాంతంలో బుధవారం నుంచి కొనసాగుతున్న ఎన్ కౌంటర్ లో భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. దాదాపు 20 గంటల పాటు కొనసాగిన ఈ ఆపరేషన్ లో సైనికులు 18 మంది నక్సలైట్లను హతమార్చారు. వారిపై . 1 కోటి 30 లక్షల రివార్డు ప్రకటించారు. అయితే, ఈ ఎన్ కౌంటర్ లో, ముగ్గురు జవాన్లు అమరులయ్యారు.ముగ్గురు సైనికులు గాయపడి రాయ్ పూర్ లో చికిత్స పొందుతున్నారు. ఎన్ కౌంటర్ స్థలం నుండి మృతి చెందిన నక్సలైట్ల మృతదేహాలతో పాటు పెద్ద మొత్తంలో ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఏ కె –47,ఎల్ ఏం జి 303 రైఫిల్స్ మరియు ఆటోమేటిక్ ఆయుధాలు ఉన్నాయి వాటిని స్వాధీనం చేసుకున్నారు.ఇప్పటివరకు, 18 మంది నక్సలైట్లలో 16 మందిని గుర్తించగా, రెండు మృతదేహాలను గుర్తించే పని కొనసాగుతోంది. మరణించిన నక్సలైట్లలో తొమ్మిది మంది పురుషులు , తొమ్మిది మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. వారందరిపై కోటి 30 లక్షల రివార్డు ప్రకటించారు. ఈ ఎన్ కౌంటర్ ఇటీవలి భద్రతా దళాలకు అతిపెద్ద విజయాలలో ఒకటిగా అధికారులు భావిస్తున్నారు .బుధవారం ఉదయం 9 గంటలకు డైరెక్టరేట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డి ఆర్ జి ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్ టి ఎఫ్ ), కోబ్రా, సి ఆర్ పీ ఎఫ్ ల సంయుక్త బృందం బీజాపూర్–దంతేవాడ సరిహద్దులోని పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఎన్ కౌంటర్ ప్రారంభమైంది. నక్సలైట్లు అకస్మాత్తుగా కాల్పులు జరపడంతో భద్రతా దళాలు

మిగతా 2 లో...

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

- ఎన్నికల కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:** పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జడ్ పి సిఈ ఓ నాగలక్ష్మి తో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల

మిగతా 2 లో...

# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య చేసిన సేవలు అభినందనీయం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి:** ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య అన్ని వర్గాల ప్రజలకు చేసిన సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సభను గురువారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే

మిగతా 2 లో...

# సింగరేణిలో 56 వ రక్షణ పక్షోత్సవాలు -2025

- - తనిఖీ చర్యలపై కన్వీనర్లకి అవగాహన కార్యక్రమం




**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 4 – ప్రజా జ్యోతి:** ఈ నెల 08 నుండి 20వ తేదీ వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు,వర్క్ షాప్ లలో నిర్వహించే 56 వ రక్షణ పక్షోత్సవాలు –2025 సంధర్బం గా కార్పొరేట్ ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో గురువారం నాడు కార్పొరేట్ అంతర్గత భద్రతా విభాగము డి జిఎం ఎస్ (డైరోక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ) పర్యవేక్షణ లో సింగరేణి వ్యాప్తంగా గల 11 ఏరియాలలో భద్రతా వారోత్సవాల తనిఖీ లలో పాల్గొనే కన్వీనర్లకి , అన్ని ఏరియాల ఏరియా సేఫ్టీ ఆఫీసర్లకు కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు భద్రతా తనిఖీలు చేసే విధానం, ఉత్తమ గనులను మరియు డిపార్ట్మెంట్ ల ఎంపికలకు తీసుకొనవలసిన ప్రమాణీకలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిఎం ( సేఫ్టీ) కే.సాయి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా డిఎంఎస్, సౌత్ సెంట్రల్ జోన్–హైదరాబాద్ రీజియన్ 1 ఉమేష్ ఎం. సావర్కర్, డిఎంఎస్, సౌత్ సెంట్రల్ జోన్–హైదరాబాద్

మిగతా 2 లో...

## ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య చేసిన సేవలు అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి...)

అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం కొణిజేటి రోశయ్య ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

(మొదటి పేజీ తరువాయి...)



పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 న,రెండవ విడత వారికి 12 న, మూడవ విడత వారికి 15 న ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి డి పి ఓ సుధీర్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

అందించబడునని, దీనిని గోల్డెన్ అవర్ అంటారని పేర్కొన్నారు. పోలీసులమని ఫోన్ చేసామని, మీ ఖాతా నెంబరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుందని, పోలీస్ శాఖ పరంగా మీకు సహాయం చేస్తామని తెలిపిన అటువంటి వాటిని నమ్మవద్దని మీకు అందుబాటులో ఉన్న బ్యాంకుకు వెళ్లాలని తెలిపారు. పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదన్నారు. మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీ అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి చూసి మన దగ్గర అమౌంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు. ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని, దానిని ఆసరాగా చేసుకోని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్ర నేత రోశయ్య నాలుగో వర్ధంతి ఆర్యవైశ్యుల ఘన నివాళి..



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 4 ,ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో స్మరణ సభ నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వాసవి విగ్నేశ్వర ఆర్యవైశ్య మహాసభ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఆయన ప్రజాసేవను స్మరించారు. లోకసేవ పట్ల చూపిన కట్టుబాటు, విలువాధారిత రాజకీయ జీవనాన్ని వక్తలు ప్రస్తావించారు. సమాజానికి మార్గదర్శిగా నిలిచిన ఆయన సేవలను సంఘం మరోమారు గుర్తుచేసుకుంది. కార్యక్రమంలో వనమా గాంధీ, వేముల నగేష్, ధారా నాగేశ్వరరావు, గొల్లపుల్లారావ్, శ్రీను, సీతయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు. పట్టణ ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నివాళులర్పణ అనంతరం శాంతి ప్రార్థనలు నిర్వహించారు.

# ఎన్ కౌంటర్ మావోయిస్టుల గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి...)

వారిపై కాల్పులు జరిపారు .బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ, 2025 సంవత్సరంలో జిల్లాలో జరిగిన వివిధ ఎన్కౌంటర్లలో 161 మంది మావోయిస్టులను హత మార్చడంలో భద్రతా దళాలు విజయం సాధించాయి అని ఈ ఆపరేషన్లో 546 మంది నక్సలైట్లను అరెస్టు చేయగా, 560 మంది పోలీసుల ముందు లొంగిపోయారు అని అన్నారు జనవరి 2024 నుండి, మొత్తం 219 మంది మావోలు చంపబడ్డారు అని 1,049 మంది మావోలు అరెస్టు చేయబడ్డారు అని 790 మంది మావోలకు హింస మార్గాన్ని విడిచి పెట్టి జనజీవన స్రవంతిలోకి వచ్చారని అన్నారు .జనవరి 2024 నుండి బస్తర్ డివిజన్లో నిర్వహించిన మావోయిస్టుల వ్యతిరేక కార్యకలాపాలలో, అనేక మంది సీనియర్ స్థాయి మావోయిస్టులతో సహా 469 మంది మావోయిస్టు ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు.బలగాల దృఢమైన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ సుందరరాజ్ పట్టిలింగం మాట్లాడుతూ, ఆపరేషన్ సమయంలో తమ ప్రాణాలను అర్పించిన ముగ్గురు ధైర్యవంతులైన అమరవీరులు–మోను బద్ది, డుక్రు రామ్ గోండే రమేష్‌సోధి యొక్క శౌర్యం ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుందని బస్తర్ వారి అత్యున్నత భక్తి త్యాగాన్ని ఎల్లప్పుడూ గౌరవంతో గుర్తుంచుకుంటారని అన్నారు.అమరవీరుల మృతదేహాలకు బీజాపూర్లోని షహీద్ వాటికాలో గౌరవ వందనం అందజేశారు.ఎంకౌంటర్ లో , డీఆర్జీ బీజాపూర్ కు చెందిన ముగ్గురు జవాన్లు గాయపడ్డారు, వారిని వెంటనే మెరుగైన వైద్య చికిత్స కోసం రాయపూర్ కి తరలించారు. క్షతగాత్రుల వివరాలు ఏఎస్ఐ జనార్దన్ కోరమ్, గార్డ్–సోందేవ్ యాదవ్, గార్డ్–రామ్లు హేమ్లా గా అధికారులు తెలియచేసారు .

## సర్పంచ్ అభ్యర్థులుగా 20 నామినేషన్లు.



**గుండాల ప్రజా జ్యోతి 4.** గుండాల మండలంలోని వివిధ పార్టీల నుండి 11 గ్రామ పంచాయతీలలో 20 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు గురువారం మండలంలోని కాచనాపల్లి గ్రామపంచాయతీ నుండి నలుగురు సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయగా ఏడూరు వార్డ్ లకు నామినేషన్లు దాఖలు చేశారు కాంగ్రెస్ పార్టీ నుండి బోడ వెంకట్రావు న్యూ డెమోక్రసీ నుండి చేర్పుల కిషన్ నామినేషన్ దాఖలు చేయగా మామ కన్ను గ్రామపంచా ఏడుగురు యతీ నుండి స్వతంత్ర అభ్యర్థిగా ఒకరు నామినేషన్ దాఖలు చేశారు ఏడుగురు వార్డు లకు నామినేషన్లు దాఖలు చేయగా ముక్తాపురం గ్రామపంచాయతీ నుండి ఇద్దరూ సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయగా వార్డులో గాను 12 మంది నామినేషన్లు వేశారు కాంగ్రెస్ పార్టీ నుండి ఎట్టి సుశీల సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు పడుకొని గూడెం గ్రామపంచాయతీ నుండి ఒకరు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయగా వార్డులకు గాను ఐదుగురు నామినేషన్లు వేశారు సాయన పల్లి గ్రామపంచాయతీ నుండి ఇద్దరూ సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేయగా వార్డులో గాను ఏడుగురు నామినేషన్లు దాఖలు చేశారు దామరతోగు గ్రామపంచాయతీ నుండి ఒకరు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయగా వార్డులో గాను ఏడుగురు నామినేషన్ దాఖలు చేశారు గ్రామపంచాయతీ నుండి ఇద్దరూ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ వేయగా వార్డులో గాను 9 మంది నామినేషన్లు వేశారు శెట్టిపల్లి గ్రామ ప ంచాయతీ నుండి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేయగా వార్డులకు గాను 15 మంది నామినేషన్ దాఖలు చేశారు గుండాల గ్రామపంచాయతీ నుండి ఒకరు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా 16 మంది వార్డులకు నామినేషన్ వేశారు న్యూ డెమోక్రసీ నుండి కోరం సీతారాములు నామినేషన్ వేశారు లింగగూడెం గ్రామపంచాయతీ నుండి ఇద్దరూ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయగా వార్డులక నలుగురు నామినేషన్లు వేశారు రోళ్లగడ్డ గ్రామపంచాయతీ నుండి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేయగా వాటర్ లో గాను ఆరుగురు నామినేషన్ దాఖలు చేశారు

## కాంగ్రెస్ తోనే చర్ల మండల అభివృద్ధి

◆ **చర్ల మేజర్ సర్పంచ్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యం**



**చర్ల, డిసెంబర్ 04:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యం ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ చర్ల మండల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కావున చర్ల మండల ప్రజలు చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పూజారి సామ్రాజ్యానికి కేటాయించిన పర్సు గుర్తుకి ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా చర్ల మండల ప్రజలకు చేసే అభివృద్ధి కార్యక్రమాలపై మేనిఫెస్టోని విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలు: 1) ప్రతి వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం, 2) వీధిలైట్ల ఏర్పాటు సజావుగా నిర్వహణ 3) డ్రైనేజి వ్యవస్థ లోపాల సవరణ, 4) కోతుల బెడద నివారణ, 5) పరిశుభ్రత–పారిశుద్ధ్యం, 6) అవినీతి రహితంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులోపేదలకు సంపూర్ణ సహకారం ప్రభుత్వ పథకాలు : సంక్షేమ సారధి, అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రెవంత్రెడ్డిగ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు 1) అర్హులందరికా ఇందిరమ్మ ఇళ్లు 2) రెతన్నలకు రెండులక్షల రుణమాఫీ, 3) నెలకి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు 4) మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 5) రూ॥ 500 ల గ్యాస్ సబ్సిడి, 6) రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం ఇటువంటి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి. ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి అని కోరారు .

## సింగరేణిలో 56 వ రక్షణ పక్షోత్సవాలు -2025



(మొదటి పేజీ తరువాయి...)

రీజియన్ 2 ఎన్.నాగేశ్వర రావు హాజరై ఈ అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముందుగా జిఎం ( సేఫ్టీ ) కే.సాయి బాబు సింగరేణి సంస్థలో రక్షణ పక్షోత్సవాల నిర్వహణ పై వివరించారు. అనంతరం గౌరవ అతిథులుగా డిఎంఎస్, సౌత్ సెంట్రల్ జోన్–హైదరాబాద్ రీజియన్ 1 ఉమేష్ ఎం. సావర్కర్, డిఎంఎస్, సౌత్ సెంట్రల్ జోన్–హైదరాబాద్ రీజియన్ 2 ఎన్.నాగేశ్వర రావు భద్రతా పక్షోత్సవాల ఆవశ్యకత గురించి వివరిస్తూ పని ప్రదేశాలలో తీసుకొనవలసిన భద్రతా చర్యలపైన మాత్రమే కాకుండా వ్యక్తిగత ఆరోగ్య రక్షణ కొరకు కూడా ఉధ్యోగులు తీసుకొనవలసిన జాగ్రత్తలపై కూడా అవగాహనా కల్పించాలని, ఈ భద్రతా పక్షోత్సవాలలో ప్రతీ ఒక్క ఉద్యోగికి సి పి ఆర్ ( కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్ ) పై శిక్షణ, ఎస్ఎంపి(సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్), ఎస్ఓపి(సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) లను పని ప్రదేశాలలో పాటించేలాగా ఉద్యోగులకు అవగాహన కల్పించాలని తద్వారా ముందస్తు చర్యలను తీసుకొని ప్రమాదాలు నివారించటమే కాకుండా ఉద్యోగులు ప్రమాదాల బారిన పడకుండా చేసి ప్రమాద రహిత సంస్థగా చేయవచ్చని, అదేవిధముగా నూతన లేబర్ కోడ్ లపై కూడా ఉద్యోగులందరికీ వివరించాలని తెలిపారు. అనంతరం కొత్తగూడెం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కేజి తివారీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రక్షణ పక్షోత్సవాలు –2025 ల తనిఖీల విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం(సేఫ్టీ) కేజిఎం రీజియన్ కృష్ణగోపాల్ తివారీ, జిఎం(సేఫ్టీ) రామగుండం రీజియన్ ఎస్.మధుసూదన్, జి ఎం(సేఫ్టీ) బెల్లంపల్లి రీజియన్ కే.రఘు కుమార్, జి ఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర్రావు, జిఎం(ఎన్విరాన్మెంట్) బి.సైదులు, జిఎం (ఆర్&డి) సిహెచ్.వెంకట రమణ, జిఎం(క్వాలిటి) జే.వెంకట రమణ, జి ఎం(ఎస్టేట్స్) టి.లక్ష్మీపతి గౌడ్, జిఎం(ఈ&ఎం)వర్క్ షాప్, కే.శ్రీనివాసులు, కన్వీనర్లు , ఏరియా సేఫ్టీ అధికారులు, కార్పొరేట్ సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# స్నేహమంటే ఇదేరా

- స్నేహమంటే జీవితం స్నేహమంటే శాశ్వతం
- బాల్యస్నేహం అక్షయ బంధం స్నేహంలో సహాయం

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి**

స్నేహమంటే ఇదేరా_ స్నేహమేరా జీవితం_ స్నేహమేరా శాశ్వతం అని ఒక కవి రాసిన సినిమా పాటను పాల్వంచకు చెందిన బాల్యమిత్రులు నిరూపించారు , ఇందుకు సంబంధించి బాల్యమిత్రులు 2000–2001 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ బొల్లోరిగూడెం పూర్వ విద్యార్థులు తమ బాల్య స్నేహబంధం విలువను నిలబెట్టుకుంటూ, మానవతా దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. వీరి తోటి మిత్రుడు కొమ్మోజి అకాల మరణం పట్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. అతని దశదిన కార్యక్రమం సందర్భంగా మిత్రులందరూ కలిసి 28 వేల రూపాయలను సేకరించి, బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఇతరుల కష్టసుఖాల్లో పూర్వ విద్యార్థుల సంఘంగా అండగా నిలుస్తున్న ఈ బ్యాచ్ గతంలో కూడా మిత్రుడు కాల్వ రాజశేఖర్ అకాల మరణం సమయంలో సుమారు 25 వేల రూపాయలను వారి కుటుంబానికి అందజేసింది. అవసర సమయంలో మానవత్వం ప్రదర్శించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని, మిత్రులలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు లేదా ఆర్థిక ఇబ్బందులు వచ్చినప్పుడు వెంటనే సహాయంగా నిలవాలని 2000–2001 బ్యాచ్ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. స్నేహం ఒక మాట మాత్రమే కాదు జీవితకాలం నడిచే బంధం అనే సందేశాన్ని సమాజానికి తెలియజేసే విధంగా ఈ సేవా కార్యక్రమం చోటుచేసుకోవడం విశేషం. చిన్ననాటి స్నేహాన్ని కేవలం జ్ఞాపకాల్లో కాకుండా, ఆచరణలో చూపిస్తూ ముందుకు సాగుతున్న ఈ పూర్వ విద్యార్థుల సేవా భావం ప్రశంసనీయమని సామాజిక వర్గాలు అభినందిస్తున్నాయి.





## బిఆర్ఎస్ లో చేరికలు





**ఇల్లందు, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరికలు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు సువర్ణపాక సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీలో చేరగా, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిదంగా మండలంలోని రొంపేడు పంచాయతీ మాజీ సర్పంచ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత అజ్మీర శంకర్, అజ్మీర పార్వతి, ఎంఎల్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు భానోత్ దుగ్యా, బానోత్ పార్వతి, కిరణ్, రాంబాబు, బలరాం, విజయ, సుక్కి, పార్వతి శారద, కిషన్, రాజు, దుగ్యా, బాలరాజు, వీరు, రవి, రామచందర్ లతో పాటు పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల గెలుపు కోసం శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 27న అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చివరి తేదీ

**ఇల్లెందు టౌన్, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సర మొదటి సెమిస్టర్, 2వ, 3వ సెమిస్టర్, థర్డ్ ఇయర్ 5వ సెమిస్టర్ పరీక్షలకు ఫీజు చెల్లించడానికి ఈనెల 27న చివరి తేదీ అని కోఆర్డినేటర్ డాక్టర్ బి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పరీక్షల తేదీలు ఫిబ్రవరి 7 నుంచి 28 తేదీ వరకు నిర్వహించినున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ సకాలంలో ఫీజులు చెల్లించి ఆన్లైన్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.

## అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమం



**ఆళ్ళపల్లి. డిసెంబర్ 4. ప్రజా జ్యోతి** మండల మర్కోడు పంచాయతీ మర్కోడు అయ్యప్ప స్వామి దీక్షాపరులకు మర్కోడులోని ముస్లిం సోదరులంతా కలసి కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని, మత సామరస్యాన్ని చాటు తూ...గురువారం అయ్యప్ప స్వాములకు బిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## పంచాయతీ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ ప్రచారం



**ఇల్లందు, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా గురువారం మండలంలోని బాలాజీ నగర్ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఐఎన్టీయూసీ ఇల్లందు ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు కోరారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పంచాయతీ ఎంతో అభివృద్ధి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు మహబూబ్, సత్యనారాయణ, రాజన్న, బండి రవి, రమేష్, ప్రభాకర్, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి మానేకి విశేష స్పందన



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి):** డిసెంబర్ 11 జరగబోయే భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్, సిపిఎం, జి డి పి ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణకి ,19, 20వ వార్డు ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. ప్రచారం లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఓటర్లందరినీ తమ విలువైన ఓటును లేడీ పర్స్ గుర్తు పై వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఆయన మాట్లాడుతూ మారుమూల కాలనీలలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కారం చేస్తూ, ప్రతి ఇంటికి త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తూ, సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ సౌకర్యం లేని ప్రాంతాల్లో సిమెంట్ రోడ్డు వేయించి డ్రైనేజీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకు సాగుతానని, వార్డులో ఓటర్లు అందరూ తమ విలువైన ఓటుని లేడీ పర్స్ గుర్తుపై వేసి గెలిపించినట్లయితే పారదర్శకంగా పరిపాలన సాగిస్తారని అన్నారు.

## డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి

- జీఎం పర్సనల్ కిరణ్ కుమార్



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 4 – ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థలో పని చేసి పదవీవిరమణ పొంది పెన్షన్ పొందే, సిపిఆర్ఎంఎస్ స్కీమ్ ద్వారా హెల్త్ కార్డ్ పొందిన ఉద్యోగులకు తెలియజేయునది ఏమనగా 2026 సంవత్సరానికి గాను సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుటకు సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ రెన్యువల్ కొరకు ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాలి. కానీ ఇప్పటివరకు చాలా మంది మాజీ ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించలేదు. ఇప్పటివరకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని సింగరేణి మాజీ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్ లోని జీవనప్రమాణ్ ఫర్ లైఫ్ సర్టిఫికెట్, ఆధార్ పేస్ ఆర్డి ఆండ్రాయిడ్ అప్లికేషన్ల ద్వారా లేదా స్వయంగా సిఎంపిఎఫ్ / సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలని, లేదా దగ్గరలోని మీసేవా కేంద్రం వద్దనైనా సమర్పించి నిరాటంకమైన పెన్షన్ మరియు వైద్య సేవలు పొందవలసినదిగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు.

## బాలాజీ నగర్ సర్పంచ్ గా నామినేషన్



**ఇల్లందు, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పాయం స్వాతి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, బాలాజీ నగర్ ఇంచార్జ్ మడుగు సాంబమూర్తి, మాజీ వైస్ యంపిపి మండల రాము, మండల అధ్యక్షుడు పులి సైదులు, హరిహర క్షేత్రం చైర్మన్ గందె సదానందం, నాయకులు, నాయకులు చిల్లా శ్రీనివాస్, వాసం రాములమ్మ, బాల సత్యనారాయణ, ఎల్లయ్య, బండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు





**ఇల్లెందు, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బందికి హెల్త్ క్యాంప్ ద్వారా బుధవారం ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలను నిర్వహించినట్లు కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించి కార్మికుల సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. వైద్య పరీక్షల్లో కార్మికుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ఏమైనా ఇబ్బందులు ఉంటే మెరుగైన వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం మున్సిపాలిటీలో పారిశుధ్య పనులు నిర్వహించే కార్మికుల సంక్షేమంలో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకుషావళి, ఆర్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రిలో 'మానే' విస్తృత ప్రచారం ...!

- పెద్ద ఎత్తున మానేకు ప్రజా ఆశీర్వాదం



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 4(ప్రజా జ్యోతి ):** భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ స్థానం దాదాపు బిఆర్ఎస్ పరమైనట్లేనని ప్రజల ఆశీర్వాదాన్ని చూస్తే అలాగే అనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ సంయుక్త కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం విధితమే.బిఆర్ఎస్ బలపరుస్తున్న మానే రామకృష్ణ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. పట్టణంలో నిర్వహిస్తున్న ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభిస్తోంది. గురువారం భద్రాచలం పట్టణంలోని 9, 11,18,19, 20 వార్డుల్లో మానే రామకృష్ణ సుడిగాలి పర్యటన చేశారు. ఆయా వార్డుల్లో ప్రజలు మానేకు బ్రహ్మరథం పట్టారు.

### భద్రాచలాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతా..!

ఈ సందర్భంగా మానే మాట్లాడుతూ... తనకు సర్పంచిగా అవకాశం ఇస్తే భద్రాచలం పట్టణాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతానని వెల్లడించారు ఎప్పటికప్పుడు సమస్యలను తక్షణమే పరిష్కరించి పుణ్యక్షేత్రం అంగరంగ వైభవంగా ఉండేలా శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు .

### మానే గెలుపు అభివృద్ధికి మలుపు : రావులపల్లి రాంప్రసాద్

బిఆర్ఎస్ అభ్యర్థి మానే గెలుపు అభివృద్ధికి మలుపు అని టబిఆర్ఎస్ సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని లంబాడి కాలనీ, రిక్షాకాలనీ, జగదీష్ కాలనీలో గురువారం ఆయన పర్యటించారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార సరళిని ఆయన పరిశీలించారు. నాయకులకు, కార్యకర్తలకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని కొందరు ధన దాహంతో కుట్రలకు ప్రయత్నిస్తున్నారని అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మానే గెలుపు తథ్యమని దీన్ని ఎవరు ఆపలేరని ఆయన వెల్లడించారు. బి.ఆర్.ఎస్, సిపిఎం,గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసి జెఎసి పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అన్ని వార్డులు తిరుగుతూ తమ తమ పార్టీలకు చెందిన సర్పంచ్,వార్డు మెంబర్లను గెలిపించుకోవటానికి పట్టణంలోని అన్ని వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు.

## షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

- మూడు లక్షల 82 వేల విలువ గల నూతన వస్త్రాలు ఆర్థిక సాయం అందజేత



**బూర్గంపాడు,డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి ):** హైదరాబాద్ కు చెందిన షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సారపాకలోగల సీయోను ప్రేయర్ హౌస్ మందిరంలో గురువారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి ప్రవక్తలతో నిర్వహించారు. షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవ స్థాపకులు పాస్టర్ మోజెస్ ములక ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు, భద్రాచలం, అశ్వాపురం, కరకగూడెం,పినపాక, ఆంధ్రాలోని ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు, అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం, కూనవరం, రంప చోడవరం, మారేడుమిల్లి మండలాలు ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాల కు చెందిన 150 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ. మూడు లక్షల 82 వేల విలువగలిగిన నూతన వస్త్రాలు,ఆర్థిక సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థన కూడికల్లో షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని ఆయన అన్నారు.యేసు పంచిన ప్రేమ ప్రపంచానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్థనలను చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రార్థన సమావేశానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి. పెద్దారావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్ర మంలో షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ బృందం రజని మోజస్ అమ్మ, పాస్టర్ సైమన్, బ్రదర్ మోతుకూరి చరణ్, బ్రదర్ స్టీవ్ ఏలియట్ ములక,బ్రదర్ ఇమ్మానుయేల్ ఆయా మండలాల కో- ఆర్డినేటర్లు డి. పెద్దారావు, యాకోబు, టి.ఎ మ్. కుమార్, పాల్, జయ ప్రకాష్,జోనతాన్, స్టెఫెన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో మంచి ఫలితాలు సాధించాలి

- అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి.




**గుండాల. ప్రజా జ్యోతి. 4.** క్రీడలలో మంచి ఫలితాలు సాధించాలని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సోమేశ్వర్ రెడ్డి అన్నారు గురువారం మండలంలోని కాచనపల్లి క్రీడా పాఠశాలను సందర్శించారు విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని సూచనలు సలహాలు ఇచ్చారు ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ అందుతుందా లేదన్న విషయాలను విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు స్పెషల్ మెనూ కాస్మోటిక్ దుస్తులు అందుతున్నాయా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు క్రీడల్లో మంచి ఫలితాలు తీసుకురావాలని త్వరలో రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏ టి డి ఓ భారతీదేవి దమ్మపేట ఏ టి డి ఓ చంద్రమోహన్ ఐటీడీఏ భద్రాచలం క్రీడా అధికారి గోపాల్ రావు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నైనికను అభినందించిన సెయింట్ మేరీస్ స్కూల్ యజమాన్యం



**కొత్తగూడెం, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** ప్రకృతి హరితదీక్ష చేపట్టి మొక్కలను నాటుతూ ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపుతున్న స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని నైనిక రజువాను స్కూల్ యాజమాన్యం అభినందించింది. గురువారం ఉదయం ప్రేయర్ మీటింగ్ సమయంలో పాఠశాల హెచ్ఎం సిస్టర్ రూబీ జ్ఞాపికను అందించి నైనికను అభినందించడంతో పాటు ఆమె తల్లిదండ్రులు దశరథ్ రజువా, ఝాన్సీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంఈవో ప్రభుదయాళ్ పంపించిన ప్రోత్సాహక బహుమతిని సిస్టర్ రూబీ చేతులమీదుగా ప్రదానం చేశారు. అనంతరం సిస్టర్ రూబీ మాట్లాడుతూ సింగరేణియన్, మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీచే ప్రశంసలు అందుకున్న ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు కె.ఎన్.రాజశేఖర్ వద్ద హరిత దీక్ష చేపట్టిన నైనిక రజువా ఇటీవల పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిరత ోపాటు డాక్టర్ మన్మోహన్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలోనూ, కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలలో బహుమతి ప్రధానోత్సవనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి సంస్థ సిఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్ ప్రశంసలు అందుకున్న నైనిక రజువా మొక్కల ప్రాముఖ్యతను చాటుతూ మనం చెట్లని కాపాడక పోతే ఇలా మొక్కలని వీపున మోయవలసి వస్తది అని తెలియచేస్తూ తను మొక్కను వీపున మోస్తూ చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుందని కొనియాడారు. తన ద్వారా మరికొంతమంది స్ఫూర్తి పొంది మొక్కలు నాటుతుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ నైనిక ఇదే విధంగా మొక్కలు నాటడం, సంరక్షించడంతోపాటు అందరికీ ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్ తరాలకు మొక్కల పెంపకాన్ని తెలియజేయాలని సిస్టర్ రూబీ ఆకాంక్షి,చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెచ్ఎం నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**అశ్వాపురం, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో సత్యమేవ జయతే క్లబ్ లో గురువారం నాడు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా రెడ్డి మహేష్ ని నియమించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అందరం కలిసి ఉంటూ ప్రజల సమస్యలను, పరిస్థితులను కలం ద్వారా అధికారులదృష్టికి తీసుకెళ్తూ సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ముందుకు తీసుకెళ్తానని వాగ్దానం చేశారు. గౌరవ అధ్యక్షులుగా నెహ్రూ,ఉపాధ్యక్షులుగా, తూము సత్యనారాయణ, సెక్రటరీగా పగడాల రామిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా గద్దల ఏడుకొండలు, కేవీరెడ్డి, ట్రెజరర్ గా తాటిపాముల దేవేందర్, ప్రచార కార్యదర్శి గా అన్నెబోయిన సతీష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే కుటుంబ సభ్యులు బండారి బలరాం, అలవాల నాగరాజు, అంజన్ రావు, బచ్చలకూరి వెంకట్, ఏకాంబరం,అప్పన మురళి మచ్చ పృథ్వీరాజ్ అలవాల నాగరాజు, మేకల లక్ష్మణ రావు, కిషోర్ రెడ్డి, సందీప్,అండెం గంగరాజు తోట అశోక్, వెంకటరెడ్డి నరసింహారావు, నాగరాజు పాల్గొన్నారు.

## చర్ల మండల అభివృద్దే మా లక్ష్యం

- చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సోయం కృష్ణవేణి



**చర్ల, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ ,సిపిఎం పార్టీలు బలపరిచిన సోయం కృష్ణవేణి ఎన్నికల ప్రచార వేగాన్ని పెంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్ల మండల అభివృద్ధి మా లక్ష్యమని మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ఎన్నో సమస్యలు ఉన్నాయని బిఆర్ఎస్ సీపీఎం పార్టీలు బలపరిచిన సోయం కృష్ణవేణి చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని వారి గుర్తు ఉంగరం గుర్తు అని చర్ల మండల వాసులు తన అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి సోయం కృష్ణవేణిని అఖండ మెజారిటీతో చర్ల మండల సర్పంచ్ గా గెలిపించవలసిందిగా కోరారు.

## మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని సందర్శించిన గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇస్లావత్ అనిల్ నాయక్

**పాల్వంచ(టౌన్ )డిసెంబర్04(ప్రజా జ్యోతి ):** గిరిజన విద్యార్థి సంక్షేమంపై దృష్టి సారిస్తూ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ అనిల్ నాయక్ మంగళవారం మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు,వసతి గృహాల్లో ఉన్న సౌకర్యాలు,యూనివర్సిటీలో అధ్యాపకుల కొరత వంటి అంశాలను అధ్యాపకులు,విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి తెలుసుకున్నారు.తాజాగా సీఎం యూనివర్సిటీ పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రిన్సిపల్ని అనిల్ నాయక్ అభినందించారు.అనంతరం విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అధికారులకు మెమోరాండం అందజేశారు.ఇస్లావత్ అనిల్ నాయక్ యూనివర్సిటీ అభివృద్ధి, గిరిజన విద్యార్థుల శ్రేయోభివృద్ధి కోసం మార్గదర్శక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# చర్ల మండలాన్ని అభివృద్ధి చేస్తాం

- విలేఖరులకు ఐదు సెంట్ల భూమిని కేటాయిస్తాం
- మంచినీటి సమస్య పరిష్కారం
- బీఎస్పీ బలపరిచిన మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి - గుర్రాల దుర్గాభవాని



**చర్ల, డిసెంబర్ 04:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ వేసిన అభ్యర్థులందరూ ప్రచారాన్ని మొదలు పెట్టారు . మంగళవారం బీఎస్పీ బలపరిచిన మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి గుర్రాల దుర్గాభవాని మాట్లాడుతూ చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపించినట్లయితే మండలాన్ని అభివృద్ధి చేసి చూపుతానని గతంలో గెలిచినవారు మండలానికి చేసింది ఏమీ లేదని మీ అమూల్యమైన ఓటు ఓటును కత్తెర గుర్తుపై వేసి నన్ను గెలిపించగలరని కోరారు .ఈ సందర్భంగా తాను గెలిచినచో మండలానికి ఏమేమి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారో తెలిసే విధంగా మేనిఫెస్టోని విడుదల చేశారు.

**మేనిఫెస్టో:** శ్రీ కన్యకా పరమేశ్వరి భూమి ని అక్రమార్కుల చెరనుండి విడిపించి ఆలయ కమిటీకి అప్పగిస్తాం. మసీదు భూమిని ఆక్రమణలకు గురి కాకుండా కాపాడి మసీదు కమిటీకి అప్పగిస్తాం మరియు వక్ఫ్ బోర్డులో ఎక్కిస్తాం. మంచినీటి సమస్య పరిష్కారం కొరకు చర్ల మండల కేంద్రంలో అదనపు వాటర్ ట్యాంకును నిర్మిస్తాం. ఓ సి , బి సి , ఎస్ సి , ఎస్ టి , అభ్యుదయ భవనాలను నిర్మిస్తాం. చర్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక గల మసీద్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ పార్కులో వ్యాయామ పరికరాలను, పిల్లలు ఆడే ఆట వస్తువులను ఏర్పాటు చేపిస్తాం. చర్ల మండల కేంద్రంలో ఐదు ఎకరాల క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తాం, క్రీడల నిర్వాహానకు ప్రతి ఏటా 50 వేల రూపాయల ఆర్థిక సహకారం అందిస్తాం చర్ల పంచాయితీలో నివాసులై ఉన్న విలేకరులకు 5 సెంట్ల ఇంటి స్థలం కేటాయిస్తాం మరియు అర ఎకరం భూమి కేటాయించి విలేకరులు అందరికి ఉపయోగపడేలా నాలుగు గదుల ప్రెస్ క్లబ్ భవన్ నిర్మిస్తాం, ప్రతి ఏడాది క్లబ్ నిర్వాహానకు ప్రత్యేకంగా లక్ష్య రూపాయల ఆర్థిక నిధి కేటాయిస్తాము. జిపి కాంప్లెక్స్ యొక్క అద్దె రేట్లు తగ్గిస్తాం, సరిపడా మరుగుదొడ్లు నిర్మిస్తాం. చర్ల పంచాయితిలో కళారవళి వారు నిర్వహిస్తున్న ప్రజా రంజిత కార్యక్రమాలకు ప్రోత్సాహకంగా ప్రతి ఏటా ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తాం. కులం మతం తో సంబంధం లేకుండా ఇంటి స్థలం లేని కుటుంబాలకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం .పేద విద్యార్థుల ఉన్నత చదువులకు, పేద ప్రజల అత్యవసర వైద్యం సహకారానికి ప్రతి ఏడాది 5లక్షల సహకార నిధి ని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తాం . హైస్కూల్, ఇంటర్, డిగ్రీ చదివే చర్ల పంచాయితీలోని బాల బాలికలకు ప్రోత్సహకంగా ఉచితంగా నోట్ బుక్స్, సైకిల్ లు పంపిణి చేస్తాం. ప్రభుత్వ హై స్కూల్, ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్, జూనియర్ కాలేజజీలలో మినరల్ వాటర్ ప్లాంట్ లని ఏర్పాటు చేస్తాం. చర్ల పంచాయతి కేంద్రంగా ఫైర్ స్టేషన్ ని ఏర్పాటు చేపిస్తాం చర్ల నుండి హైదరాబాద్ కి గుంటూరు కి వెళ్లి రావడానికి రెండు ప్రభుత్వ బస్సు ఏర్పాటు చేపిస్తాం.ఆటో, మ్యాజిక్ స్థాండ్ లకు పర్మినెంట్ గా స్థలం కేటాయించి విశ్రాంతి భవనాలు నిర్మిస్తాం, ప్రతి ఏటా 50వేల రూపాయలు ఆటో మ్యాజిక్ కార్మికుల సంక్షేమనికి ఆర్థిక సహకారం అందిస్తాం.చర్ల పంచాయితిలో జరిగే పెళ్లిళ్ల ఫంక్షన్ల తదితర కార్యక్రమాలకు అవసరమాయ్యే టెంట్లు కుర్చీలు పంచాయతీ నుంచి ఉచితంగా ఏర్పాటు చేస్తాం.ఎవరైనా మరణించిన యడల అంతిమయాత్ర రథం (విత్ డీజిల్) మరియు ఐస్ బాక్స్ ఉచితంగా అందిస్తాంశివాలయం , శ్రీ కనక దుర్గమ్మవారి ఆలయం, త్రికూట దేవాలయం (శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం), ముత్యాలమ్మవారి ఆలయం, శ్రీ సీతారామా లక్ష్మణ భక్త ఆంజనేయ స్వామి ఆలయం , సాయి బాబా ఆలయాలలో జరిగే పవిత్ర పూజా కార్యక్రమాలకు ప్రతి ఏటా ప్రతి గుడికి లక్ష్య రూపాయల చొప్పున ఆర్థిక సహకారం అందిస్తాం. చర్ల పంచాయితిలో ఉన్న మసీదు,చర్చిల నిర్వాహానకు ప్రతి ఏటా 50 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తాం. సేవకు, సాయానికి మారు పేరైనా మేమున్నాం మరియు యూత స్వచ్చంద సంస్థలకు ప్రతి ఏటా ఒక్కోక్క సంస్థకు లక్ష రూపాయల ఆర్థిక సహకారం అందిస్తాం. 10 లక్షల రూపాయలతో అద్భుతమైన గిరిజన మ్యూజియం కట్టిస్తాం. ఎకరం ప్రభుత్వ భూమి కేటాయించి చర్ల నడిబొడ్డున స్విమ్మింగ్ పుల్ నిర్మిస్తాం. అర్హులైన వారి అందరికి డబుల్ బెడ్రూం ఇల్లు,లోన్లు, పింఛన్లు సక్రమంగా వచ్చేలా చేస్తాం. చర్ల పంచాయితీ పరిసరాల్లోకి కోతులు రాకుండా శాశ్వత పరిష్కర చర్యలు తీసుకుంటాం.. చర్ల పంచాయితీలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ ఏర్పాటు చేపిస్తాం. ఫ్రీ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం నిశనాతులైన ఇద్దరు ఉపాధ్యాయనీలతో ప్రతి రోజు 50 మంది విద్యార్థిని విద్యార్థులకు మరియు ఆసక్తి గల వారికి ఫ్రీ కంప్యూటర్ కోచింగ్ క్లాసులు నిర్వహిస్తాం.పంచాయతీ వ్యాప్తంగా డ్రైనేజీలు అంతర్గత రోడ్లు నిర్మిస్తాం. శ్రీ సాయి బాబా గుడి మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్డులో ఉన్న మద్యం దుకానాన్ని వేరే చోటుకు మారుస్తాం. బడ్డీలో కుట్టు మిషన్ల పెట్టుకొని జీవనం సాగిస్తున్న గౌరవ టైలర్లకు ప్రత్యేకంగా కాంప్లెక్స్ కట్టిస్తాం (5 సంవత్సరాల వరకు ఎవరు ఎటువంటి అద్దె చెల్లించానవసరంలేదు). బడ్డీల్లో హెయిర్ సెల్యూన్స్ నడుపుతున్న సోదర నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా కాంప్లెక్స్ కట్టిస్తాం మరియు అవసరమైన సమాగ్రిని ఉచితంగా అందిస్తాం. (5 సంవత్సరాల వరకు ఎటువంటి అద్దె ఉండదు). అవసరం అయిన ప్రతి చోట వెంటనే కరెంట్ స్థంబాలు వేపిస్తాం.నీతి నిజాయితీగా ప్రజలకు జవాబుతారితనంగా ఉంటూ భారత రాజ్యాంగాన్ని సర్వదా అనుసరిస్తూ సర్వ సమానత్వాన్ని మతసామరస్యాన్ని పాటిస్తూ అందరిని గౌరవిస్తూ ప్రజల ఆశీస్సులతో సుపరిపాలన కొనసాగిస్తాం అని మేనిఫెస్టో ని విడుదల చేసారు .

## పచ్చని అడవుల్లో గురుకుల కళాశాల విద్యార్థుల ఉత్సాహ విహారం





**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల కళాశాల విద్యార్థులను గురువారం వెంకటాపురం సమీపంలోని ఆహ్లాదకరమైన అడవి ప్రాంతానికి పిక్నిక్‌కు తరలించారు. గురుకుల కళాశాల మండలంలో నిర్వహించిన ఈ పర్యటనను ప్రిన్సిపల్ బురాన్ సారు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం సమన్వయంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మీడియా మిత్రులు, పలువురు స్థానిక ప్రముఖులు కూడా హాజరయ్యారు.సహజ సౌందర్యం నడుమ విద్యార్థులు పాటలు పాడుతూ, క్రికెట్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. పచ్చని అడవిలో మిత్రులతో కలిసి తిరుగుతూ పిల్లలు నవ్వులు, కిలకిలలతో ప్రాంతాన్ని సందడితో నింపేశారు. మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాల విద్యార్థుల ఉత్సాహం చూసి ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.పర్యటనలో భాగంగా విద్యార్థుల కోసం పసందైన భోజనం ఏర్పాటు చేయగా, చిన్నారులు రుచికరమైన వంటకాలను ఆస్వాదించారు. ఇదే సందర్భంలో సత్తుపల్లి కి చెందిన సతీష్ బుక్ స్టాల్ నుండి సతీష్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, మీడియా మిత్రులకు చిన్న గిఫ్టలను అందజేయడం విశేషం. ఈ గిఫ్ట్లు అందించి పిల్లలను ఉత్సాహపరిచినందుకు నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రకృతి ఒడిలో, నవ్వులు,సందడితో గడిచిన ఈ పిక్నిక్, గురుకుల కళాశాల విద్యార్థులకు చిరస్మరణీయ రోజుగా నిలిచింది.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్



**కొత్తగూడెం, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):** జిల్లా కోర్టు నందు డిసెంబర్ 21వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. 1.యాక్సిడెంట్ కేసులు,2.సివిల్ కేసులు,3.చీటింగ్ కేసులు,4.చిట్ ఫండ్ కేసులు,5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు,6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు,7.చిన్నచిన్న దొంగతనం కేసులు,8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,9. కుటుంబ తగాదాలు ,10. బ్యాంకు లావాదేవీల కేసులు,11. టెలిఫోన్ బకాయిల కేసులు ,12. కొట్టుకున్న కేసులు ,13. సైబర్ క్రైమ్ కేసులు ,14. చెక్ బౌన్స్ కేసులు ,ఈ లోక దాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గ్రామ పంచాయితీ ఎన్నికలలో ప్రజాస్వామిక, విప్లవ, కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించండి

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ లో జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికలలో గ్రామాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేసే,సేవా గుణం గల ప్రజాస్వామిక, విప్లవ, కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని,బూర్జువా, ఫాసిస్టు, ప్రజా వ్యతిరేక కూటముల పార్టీల అభ్యర్థులను ఓడించండి సీపీఐ (ఎం.ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా ) రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.గురువారం భద్రాచలం సిపిఐ యం ల్ మాసలైన్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఓటరు ప్రజలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా, మనస్ఫూర్తిగా ఆలోచించి గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం పని చేసే, సేవా గుణంగల, విప్లవ పార్టీల, ప్రజాస్వామిక అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని, బడా బూర్జువా, ఫాసిస్టు పార్టీల ప్రజా వ్యతిరేక అభ్యర్థులను తిరస్కరించాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) విజ్ఞప్తి చేస్తున్నది అని ఆయన అన్నారు. గతంలో అధికారంలో వున్న బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో వున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు గానీ పేదలకు ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, వివిధ పెన్షన్లు, పోడు భూముల పట్టాలు, రైతు, వివిధ కార్మికుల, నిరుద్యోగుల, అంతర్గత రోడ్ల సమస్యల పరిష్కారానికి ఏమి చేశారో ఓట్లు అడగటానికి వచ్చిన నాయకులను ప్రజలు ప్రశ్నించమని రంగారెడ్డి అన్నారు.ఈ ఎన్నికలలో సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజా వంథా) రాష్ట్ర వ్యాప్తంగా 100 గ్రామ పంచాయితీలు పోటీ చేస్తున్నది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 గ్రామ పంచాయితీలకు, 2 వందల వార్డులకు తమ అభ్యర్థులను నిలబెడుతుందని ఆయన తెలిపారు. వీరంతా కూడా ప్రజల కోసం నిత్యం పనిచేసేవారే. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అండదండగా ఉంటున్న వారే, పోరాడుతున్న వారే. కనుక ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలంటే అంబేద్కర్ ప్రతిపాదించిన స్ఫూర్తిమాయమై, సారా, డబ్బు, మాంసం, అమలు చేయని పుట్ల కొద్ది హామీలిచ్చి గద్దనెకుతున్నారని ఆయన విమర్శించారు. ఏకగ్రీవం పేరుతో సర్పంచ్ స్థానాలు లక్షలు రూపాయల డబ్బు పెట్టి వేలంలో కొందరు పెత్తందార్లు కాజేస్తున్నారని ఆరోపించారు .నిజంగా ప్రజల కోసం పని చేస్తున్న వారికి అవకాశమే లేకుండా పోతుందని. ఆ విధంగా లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి అక్రమంగా గెలిచిన వారు అవినీతి అధికారుల అండదండలతో గ్రామాభివృద్ధి, సంక్షేమం మరిచి అక్రమ సంపాదన కోసం అక్రమ మార్గాలు చేపడుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయితీలకు కార్యాలయాలు సైతం లేవని . గ్రామాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆశించాల్సిన దుస్థితి ఉందని అన్నారు. పైగా ఆర్థిక సంఘం నిధులను పాలక ప్రభుత్వాలు పక్కదారి పట్టించిన చరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. దీనితో ఆదాయ వనరులు లేక గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లటానికి కూడా గ్రామ పంచాయితీలు నానా తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి దుస్థితి మారాలంటే గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేసే, త్యాగపూరిత, సేవాగుణం గల ప్రజాస్వామిక అభ్యర్థులకు మద్దతిచ్చి గెలిపించుకోవాలని, ఆర్థిక ప్రలోభాలకు, డబ్బులకు, మోసాలకు, సారాకు లొంగి ఓట్లు వేసి నష్టపోవద్దని ఓటరుకు, ప్రజలకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. కెచ్చెల కల్పన పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు, దాసరి సాయన్న డివిజన్ కమిటీ సభ్యులు, మునిగేలా శివ ప్రశాంత్ డివిజన్ కమిటీ, మునిగేలా మహేశ్వరి పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.